**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

**Cell: 9247819181**
**8309605189**



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం


MANA VAARTHA





**హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల    శుక్రవారం 2 ఆగస్టు 2024    పేజీలు : 4 వేల : 2.00**


## ఎన్నోఏళ్ల పోరాటం ఫలించింది




**మన వార్త** ఎన్నోఏళ్ల పోరాటం ఫలించిందన్నారు మంత్రి దామోదర రాజనర్సింహా.. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా మాట్లాడిన ఆయన.. సుప్రీం తీర్పును స్వాగిస్తున్నామని చెప్పారు.సుప్రీం తీర్పుకు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ఏ వర్గానికి వ్యతిరేకం కాదన్నారు దామోదర.. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణలో సీఎం రేవంత్ చొరవ ఉందన్నారు. తీర్పుకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎంతో మంది పోరాటం చేశారన్నారు.ఎస్సీ వర్గీకరణపై బీఆర్ఎస్ వ్యతిరేకిస్తున్నట్లు కనిపిస్తోందన్నారు ఎమ్మెల్యే కడియం శ్రీహరి. ఎస్సీ వర్గీకరణపై చర్చ జరుగుతుంటే బీఆర్ఎస్ ఆందోళనలు చేయడం కరెక్ట్ కాదన్నారు. దండోర ఉద్యమానికి అందరూ మద్దతిచ్చారని.. సుప్రీం తీర్పును ప్రతి ఒక్కరు స్వాగతించాలని చెప్పారు. మరో వైపు బీఆర్ఎస్ సభ్యులు సభలో ఆందోళన చేస్తున్నారు. వీ వాంట్ జస్టిస్ అంటూ నిరసనలు చేస్తున్నారు. దీంతో స్పీకర్ సీరియస్ అయ్యారు. వర్గీకరణ తప్ప ఏ విషయంపై మాట్లాడినా మైక్ కట్ చేస్తామని చెప్పారు.

## నేడు టీచర్లతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం



**మన వార్త** రాష్ట్రంలో ఇటీవల ప్రమోషన్లు పొందిన 25 వేల మంది టీచర్లతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం కానున్నారు.ఎల్బీ స్టేడియంలో నేడు మధ్యాహ్నం 2 గంటలకు జరిగే కృతజ్ఞతా సభకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రతి సెగ్మెంట్ నుంచి ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసి టీచర్లను నగరానికి తీసుకురానున్నారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఎంఈఓ, జిల్లా స్థాయిలో డీఈఓలు నోడల్ ఆఫీసర్లుగా ఉండి కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు.ఈ నేపథ్యంలో టీచర్ల జేఏసీ నేతలతో బుధవారం అసెంబ్లీలో ప్రొఫెసర్ కోదండరాంతో కలిసి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి పలు అంశాలపై చర్చించారు. టీచర్ల నేతలు ప్రధానంగా 5 డిమాండ్లను సర్కారు ముందుపెట్టారు. కామన్ సర్వీస్ రూల్స్ అమలు, సీపీఎస్ రద్దు, పీఎస్ హెచ్ఎం పోస్టులు, స్కూళ్లకు ఉచిత విద్యుత్, బడుల్లో స్వీపర్ల ఏర్పాటు లాంటి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వేం నరేందర్ రెడ్డి చెప్పినట్టు టీచర్ల జేఏసీ నేతలు తెలిపారు.ఎల్బీ స్టేడియంలో జరిగే సభలో ఈ డిమాండ్లలో కొన్నింటిపై సీఎం ప్రకటన చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే టీచర్ల జేఏసీ నేతలు సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. సభ విజయవంతానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. సమావేశంలో టీచర్ల జేఏసీ నేతలు బీరెల్లి కమలాకర్?రావు, మారెడ్డి అంజిరెడ్డి, కృష్ణుడు, జంగయ్య, అశోక్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## ఎల్ఆర్ఎస్ పై రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం



**మన వార్త** రాష్ట్రంలో అక్రమ లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మూడు నెలల్లో దరఖాస్తులను పరిశీలించి అర్హమైన వాటిని క్రమబద్ధీకరించాలని నిర్ణయించింది.ఆగస్టు మొదటి వారం నుంచే ఈ ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించింది. ఆ మేరకు మార్గదర్శకాలు జారీచేస్తూ పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి ఎం.దానకిశోర్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. ప్లాట్ల దరఖాస్తులను మూడు దశల్లో, లేఅవుట్ల దరఖాస్తులను నాలుగు దశల్లో పరిశీలించాలని నిబంధనల్లో పేర్కొన్నారు. విటిలో అర్హతమైన వాటిని నిర్ధారిత ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరిస్తారు. స్థలాలు, లేఅవుట్ల క్రమబద్ధీకరణకు 2020 నుంచి సుమారు 25 లక్షల మంది దరఖాస్తు చేశారు. గత డిసెంబరులో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుంచి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనపై తర్జనభర్జనలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఉత్తర్వుల జారీతో దరఖాస్తుదారుల్లో హర్షం వ్యక్తమవుతోంది.సీజీజీ వడపోత అనంతరం మిగిలిన దరఖాస్తులను రెవెన్యూ, నీటిపారుదల, టౌన్ప్లానింగ్, పంచాయతీ అధికారులబృందం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తుంది. నాలాలు, చెరువులు, వారసత్వ సంపద, శిఖం, దేవాదాయ, ఇనాం భూములు తదితర కోణాల్లో పరిశీలించి అభ్యంతరాలను నమోదు చేస్తారు. ఆయా వివరాలను ఇప్పటికే సీజీజీ రూపొందించిన సెల్ఫోన్ యాప్లో నమోదు చేస్తారు.– ఆయా దరఖాస్తులను సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) ముందస్తుగా పరిశీలిస్తుంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ, మున్సిపాలిటీలు మినహా మిగిలిన ప్రాంతాల దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో భాగస్వాములయ్యే అన్ని స్థాయుల సిబ్బంది, అధికారులకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది.

## ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు



**–ఆనందం వ్యక్తం చేసిన మంద కృష్ణ మాదిగా**

**మన వార్త** సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో స్పందించిన మందకృష్ణ.. ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందన్నారు.ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పును వెలువరించింది.ఈ మేరకు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ తప్పనిసరి అని, ఆ అంశంపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది.ఈ క్రమంలో వెలువడి తీర్పుపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగా భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా ఆయన సుప్రీం కోర్టు ఆవరణలో మాట్లాడుతూ.. వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకే ఉందని సుప్రీంకోర్టు చెప్పిందంటూ ఆనందం వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా అలుపెరగని పోరాటానికి తగిన ఫలితం దక్కిందన్నారు. ఈ పోరాటంలో చాలా మంది అసువులు బాశారని.. వర్గీకరణ ఉద్యమాన్ని దెబ్బ తీసేందుకు ఎన్నో కుట్రలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ, మొక్కవోని ధైర్యంతో ఏమాత్రం సహనం కోల్పోకుండా పట్టుదలతో పోరాటం చేసి విజయం సాధించమని అన్నారు. న్యాయం కోసం ఎమ్మార్పీఎస్‌కు అండగా నిలబడిన వారందరికీ ఈ విజయం అంకితమని మంద కృష్ణ మాదిగ అన్నారు.

## వయనాడ్ లో పర్యటించిన రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రియాంక గాంధీ



వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిన ప్రాంతాల్లో, వరద ప్రభావిత ప్రాంతాల్లో లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%‰% తన తండ్రి చనిపోయినప్పుడు ఎంతగా బాధపడ్డానో ఇప్పుడు అంత బాధపడుతున్నానన్నారు. బాధితులకు అండగా ఉండేందుకే ఇక్కడకు వచ్చామన్నారు. తానొక్కడినే కాదని%‰% ఈ విషాదాన్ని చూసి ప్రతి ఒక్కరూ బాధపడుతున్నారన్నారు. ఇది హృదయాన్ని కదిలిస్తోందన్నారు. ఇక్కడి పరిస్థితులు ఎలా ఉన్నాయో పరిశీలించేందుకే తాను వచ్చానన్నారు. చాలామంది కుటుంబ సభ్యులను కోల్పోయారు%‰% ఇండ్లనూ పోగొట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని చూస్తుంటే గుండె తరుక్కుపోతోందన్నారు. తమవంతు సాయం కచ్చితంగా చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సాయం చేస్తున్న డాక్టర్లు, నర్సులు, వాలంటీర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడి పరిస్థితి చూస్తుంటే తనకు నోట మాట రావడం లేదని ప్రియాంకగాంధీ అన్నారు. హిమాచల్ ప్రదేశ్లోనూ ఇలాంటి విషాదమే చోటు చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరారు. రాజకీయాలు మాట్లాడేందుకు ఇది సమయం కాదన్నారు.

## హమాస్‌పై యుద్ధంలో ఇజ్రాయెల్ పైచేయి...



**మన వార్త** హమాస్‌పై యుద్ధంలో ఇజ్రాయెల్ పైచేయి సాధిస్తోంది. గతేడాది అక్టోబరు 7 నాటి మెరుపుదాడులకు ప్రధాన సూత్రధారిగా భావిస్తోన్న హమాస్ సైనిక విభాగాధిపతి మహమ్మద్ డెయిఫ్ ను అంతమొందించినట్లు టెల్ అవీవ్ ప్రకటించింది.గాజాలోని ఖాన్ యూనిస్ ప్రాంతంలో జులై 13న జరిపిన దాడుల్లో అతడు హతమైన విషయాన్ని నిర్ధరించింది. పలు మార్లు చిక్కినట్లే చిక్కి చేజారిపోగా.. డెయిఫ్ లక్ష్యంగా గాజాలో చేసిన దాడిలో అతడు ప్రాణాలు కోల్పోయినట్లు తమ నిఘా విభాగం అంచనాకు వచ్చిందని వెల్లడించింది. శరణార్థి శిబిరంలో పుట్టి..గాజాలోని ఖాన్ యూనిస్ శరణార్థి శిబిరంలో 1965లో డెయిఫ్ జన్మించాడు. పూర్తి పేరు మహమ్మద్ డియాబ్ ఇబ్రహీం అల్ మస్రీ. 1980ల చివర్లో హమాస్‌లో చేరాడు. హమాస్ ఉగ్రవాదులు తమ ఉనికి ఇజ్రాయెల్ దళాలకు తెలియకుండా రోజుకో సానుభూతిపరుడి ఇంట్లో దాక్కొంటారు. అందుకనే మస్రీ పేరు డెయిఫ్‌గా మారింది. డెయిఫ్ అంటే అరబిక్ భాషలో 'అతిథి' అని అర్థం. హమాస్ మిలిటరీ యూనిట్ 'అల్ కస్సం బ్రిగేడ్'లో పనిచేశాడు.అతడు ఎక్కడ పెరిగాడు.. ఏం చదువుకున్నాడు తదితర వివరాలు ఎవరికీ తెలియవు. హమాస్ బాంబుల తయారీ నిపుణుడు అయ్యాష్‌కు సన్నిహితుడు. అయ్యాష్ గతంలో ఇజ్రాయెల్ దళాలపై పలు బాంబుదాడులు చేశాడు. అతడు ఇజ్రాయెల్ దళాల చేతిలో హతమయ్యాక.. 2002లో హమాస్‌లోని మిలిటరీ వింగ్ బాధ్యతలు డెయిఫ్ చేపట్టాడు. హమాస్ వాడే 'కస్సాం' రాకెట్ల తయారీ వెనుక కీలక పాత్ర పోషించాడు. ఇజ్రాయెల్ దళాలకు తలనొప్పిగా మారిన గాజా టన్నెల్ నెట్‌వర్క్ నిర్మాణం వెనుక మాస్టర్ మైండ్ కూడా అతడే. ఇజ్రాయెల్ దళాలకు చిక్కకుండా ఎక్కువ సమయం ఆ సొరంగాల్లోనే గడుపుతాడని సమాచారం. పాదరసంలా జారుకొని.. ప్రాణాలతో బయటపడి...ఇజ్రాయెల్ దళాలు డెయిఫ్ కోసం తీవ్రంగా గాలించాయి. అత్యాధునిక కమ్యూనికేషన్ వ్యవస్థలు, కంప్యూటర్లకు దూరంగా ఉండడంతో నిఘా సంస్థలకు డెయిఫ్‌ను గుర్తించడం అసాధ్యమైంది. అతడి రహస్య జీవితం నుంచి అస్సలు బయటకు రాలేదట. ఇప్పటి వరకు అతడిపై ఇజ్రాయెల్ దళాలు ఏడుసార్లు దాడులు చేశాయి. ప్రతిసారీ వెంట్రుకవాసిలో ప్రాణాలతో బయటపడ్డాడు. 2000లో జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడ్డాడు. ఆ సమయంలో ఒక కన్ను పోవడంతోపాటు కొన్ని అవయవాలు దెబ్బతిన్నట్లు తెలిసింది.2006లో హమాస్ సభ్యుడి ఇంట్లో ఉండగా జరిగిన దాడిలో డెయిఫ్ మరోసారి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనల్లో తప్పించుకున్న విధానంతో హమాస్‌లో అతడు పాపులర్ అయ్యాడు. అందుకే అతడిని 'ది క్యాట్ విత్ నైన్ లైవ్స్' అని పిలుస్తారు. 2014లో ఐదోసారి జరిగిన దాడి నుంచి కూడా బయటపడ్డాడు. ఈ దాడిలో అతడి భార్య, పిల్లలు మరణించారు. 2021 గాజాపై జరిపిన ఆపరేషన్‌లో కూడా రెండుసార్లు తప్పించుకున్నాడు. గతేడాది అక్టోబరులో 'ఆపరేషన్ అల్ అక్సా స్ట్రామ్' మొదలైందంటూ ప్రకటించిందీ అతడే. ఇజ్రాయెల్‌పై రాకెట్ల వర్షానికి రూపకర్త కావడంతో మరోసారి కోసం తీవ్రంగా జల్లెడ పట్టిన ఇజ్రాయెల్.. ఎట్టకేలకు అతడిని హతమార్చింది.

## ఇటీవల విద్యార్థుల దాడిలో చనిపోయిన విద్యార్థి అల్లూరి.విష్ణు కుటుంబాన్ని

# పరామర్శించిన మాదిగ జే.ఏ.సి.నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 1 (మన వార్త ప్రతినిధి)** ఇటీవల పాల్వంచలో విద్యార్థి దాడిలో ప్రాణాలు కోల్పోయిన అల్లూరి విష్ణుఒక్కగాని,ఒక్క చేతికి అందిన కొడుకును కోల్పోయి దిక్కుతోచని అయోమయ స్థితిలో ఉన్న అత్యంత ఆ పెదకుటుంభంప్రభుత్వం అన్ని విధాలుగా ఆ కుటుంబాన్ని ఆదుకోని ఇందిరమ్మ ఇళ్లు,50 లక్షలు ఆర్థిక సహాయం,కుటుంబ పెద్దలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్లినిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు పాల్వంచ మండలం,యానం బైలులో ఇటీవల విద్యార్థుల దాడిలో ప్రాణాలు కోల్పోయి మృతిచెందిన దళిత మాదిగ వర్గానికి చెందిన డిగ్రీ విద్యార్థి అల్లూరి. విష్ణు కుటుంబాన్ని పరామర్శించిన మాదిగ జే. ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు.జోగారావు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,మాదిగ జే.ఏ.సి.జిల్లా అధ్యక్షులు గద్దల.రమేష్. వారు మాట్లాడుతూ డిగ్రీ చదివి కుటుంభానికి ఆసరాగా ఉంటాడని అనుకున్న ఆ నిరుపేద తల్లిదండ్రులు, కుమారునిపై ,తోటి విద్యార్థుల చేసిన దాడిలో చనిపోయిన విషయాన్ని జీర్ణించుకోలేని స్థితిలో ఉన్నారు.వారి బాధ అత్యంత హృద య వికారంగా ఉన్నదని తెలిపినారు.ఆ నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా అదుకొని ఇందిరమ్మ ఇళ్లు,50 లక్షల ఆర్థిక సహాయం, కుటుంబ పెద్దలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.నిందులని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.

# పెద్దవాగు ముంపు బాధితులకు సిపిఐ ఆధ్వర్యంలో బట్టలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 1 (మన వార్త ప్రతినిధి)** ఆశ్వరవుపేట: అశ్వారావుపేట మండలం గుమ్మడివల్లి పెద్దవాగు ప్రాజెక్టు వరద ముంపుకు గురైన బాధితులకు సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో సుమారు రూ.2 లక్షలు విలువైన బట్టలు, బియ్యం, నిత్యావసర సరుకులును బుధవారం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఏలూరు జిల్లా సిపిఐ కార్యదర్శి కృష్ణ చైతన్య, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ డి సలీమ్ ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ గత పాలకుల అలసత్వం, నిర్లక్ష్యం కారణంగా పెద్ద వాగు ప్రాజెక్టుకు గండిపడిందని, ఈ ప్రాజెక్ట్ ను నమ్ముకున్న రైతులకు తీవ్రంగా నష్టం జరిగిందని అన్నారు. ప్రభుత్వం నష్టం పోయిన రైతులకు పరిహారంగా ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలని, ఉసుక మెటలను ప్రభుత్వం ఖర్చులతో తొలగించి రైతులకు భరోసా అందించాలని డిమాండ్ చేశారు, ప్రాజెక్టు కట్ట పునర్నిర్మాణం కోసం నిధులు కేటాయించి తక్షణం పనులు ప్రారంభం చేసి రెండు రాష్టాల రైతు లను ఆదుకోవాలి అని కోరునారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు రామకృష్ణ, రవి, దారయ్య, సాయి బాబు, ముక్కంటి, చిన్నయ్య, అర్జున్, పుట్ట సత్యం, రెడ్డి, సత్యవతి, బేగం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ తీర్పు చారిత్రాత్మకం



**జహీరాబాద్, ఆగష్టు 1 (మన వార్త ప్రతినిది):** ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని పత్రికా ప్రకటనలో జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుప్రి కోర్టు న్యాయమూర్తులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు. 50 ఏళ్ల సుదీర్ఘ సమస్యకు, ఎన్నో ఏళ్ల పోరాటానికి నేడు ఫలితం లభించిందని అన్నారు. మదిగలందరికి ఈ తీర్పు పండుగ రోజని, ఇంటింటా సంబురాలు జరుపుకోవా లని పిలుపునిచ్చారు. ఉ ద్యమ నాయకుడిగా కేసీఆర్ ఆనాడే ఎస్సీ వర్గీకరణ కోసం డిమాండ్ చేశారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి అసెంబ్లీ సమావేశంలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్రానికి పంపించారన్నారు. అదే తీర్మానం కాపీనీ, దళిత నాయకులను ఢిల్లీకి వెంట తీసుకువెళ్లి ప్రధాని మోదీ గారిని కలిసి వివరించారన్నారు.

# సూపరింటెండెంట్ హామీతో కార్మికుల ధర్నా విరమణ



**జహీరాబాద్, ఆగష్టు 1 (మన వార్త ప్రతినిధి):** జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులు పెండింగ్ జీతాలు ఇవ్వాలని అంచెలంచెలుగా ఉద్యమాలు చేస్తున్నారు. అందులో భాగంగా గురువారం కాంట్రాక్టు కార్మికులు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్ నాయకత్వంలో ధర్నాకు దిగారు. పారిశు ధ్యం, తదితర పనులకు ఆటంకం కలగడంతో, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ కార్మికులతో మాట్లాడుతూ, ఎవరి పనుల్లో వారు చేరాలని కోరగా, కార్మిక నాయకులు డాక్టర్ తో వాగ్వాదానికి దిగారు. అనంతరం డాక్టర్ శ్రీదర్ కాంట్రాక్టరుతో ఫోన్ లో మాట్లాడి కార్మికుల పెండింగ్ జీతాలు ఇవ్వాలని కోరగా, ఈ రోజు జీతాలు ఇస్తానని కాంట్రాక్టర్ అనడంతో కార్మికులు ధర్నాను విరమించారు.

# సీనియర్ల వేధింపులతో ఆత్మహత్యాయత్నం చేసిన ఇంటర్ విద్యారి




**-వరామర్శించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు ఒకటి( మన వార్తా ప్రతినిధి )** భద్రాచలం: భద్రాచలం ఎస్టీ రెసిడెన్షియల్ ఇంటర్ విద్యార్థిని సీనియర్ విద్యార్థుల వేధింపులతో ఆత్మహత్యాయత్నం చేసుకొని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నది. విషయం తెలుసుకున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వరక అజిత్ నాయకులు ఆసుపత్రికి చేరుకొని విద్యార్థినిని పరామర్శించి సంఘటనకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ విద్యార్థినిని ర్యాగింగ్ పేరుతో వేధించిన విద్యార్థులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైనందున విద్యాసంస్థల్లో ర్యాగింగ్ భూతం రెక్కలు ఇవ్వకముందే, ర్యాగింగ్ భూతానికి విద్యార్థులు ఎవరు బలికాకుండా విద్యాశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు ర్యాగింగ్ పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఐటీడీఏ పీవో రాహుల్ కు రాకింగ్ భూతాన్ని అరికట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు ప్రశాంత్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా నయీం నగర్ పెద్ద మోరీ పనులు



**-సెప్టెంబర్ 9న ప్రారంభించేందుకు చర్యలు.**

**-పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.**

**హనుమకొండ ఆగస్టు 1(మనవార్త ప్రతి నిధి కోడెపాక శ్రీకాంత్ ):** దశబ్దాలుగా ముంపు ప్రాంతాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహానగరంలోని ప్రధాన సమస్యగా ఉన్న నయీం నగర్ (పెద్ద మోరి ) నిర్మాణ పనులను శరవేగంగా జరుగుతున్నాయని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, మున్సిపల్‌హా కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి పనుల పురోగతిని పరిశీలించారు. అనంతరం కాజీపేట ఆర్ఓబిని పరిశీలించారు. నయీంనగర్ బ్రిడ్జి సెప్టెంబర్ 9వ తేదీ వరకు ప్రారంభించేలా చర్యలు చెపడుతున్నామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజుల్లోనే ఖాబ్జాలకు గురైనా ప్రాంతాలను గుర్తించి పరిష్కార చేస్తున్నాం కాబట్టే ఇటీవలే కురిసిన వర్షాలకు గత చర్యలు పునరావృతం కాలేదని తెలిపారు. బ్రిడ్జి పనులతో పాటు పాదరక్షకుల మార్గం,హా మోరి పనులను కూడా నిర్ణత సమయంలో పూర్తి చేస్తామని తెలిపారు. పాలక వర్గం,అధికారులు సమిష్టిగా కదిలి వెళ్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. కాజీపేట బ్రిడ్జ్ పనులను కూడా వేగవంతం అయ్యేలా ఇప్పటికే డిజైన్ ల కోసం కలకత్తా బృందంతో మాట్లాడటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బట్టి శ్రీనివాస రావు, ఈ.వి.శ్రీనివాస్ రావు, కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, తోట వెంకన్న, మానస రామ్ ప్రసాద్, చీకటి శారదా ఆనంద్, గుంటీ రజిత శ్రీనివాస్,రాజు జిల్లా మహిళా బ్లాక్ అధ్యక్షులు బంక సరళ సంపత్, సీనియర్ నాయకులు నాయిని లక్ష్మా రెడ్డి, రహీమున్నిస్సా బేగం మరియు మున్సిపల్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.


# సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం%-%ధర్మాసనం తీర్పు న్యాయ బద్దమైనదే



**-డాక్టర్ ఏ చంద్రశేఖర్ మాజీ మంత్రి**

**జహీరాబాద్, ఆగష్టు 1( మన వార్త ప్రతినిధి):** ఎస్సి వర్గీకరణ కు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందని, మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ ఏ చంద్రశేఖర్ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఎస్సి వర్గీకరణ అంశంపై మొదటి నుంచి కాంగ్రెస్? పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో చేసిన ప్రయత్నం ఫలించిందనీ అన్నారు. కోర్టు తీర్పుకు అనుగుణంగా ఏబీసీడీ వర్గీకరణ చేపడుతామని, మాదిగ ఉప కులాలకు సైతం రిజర్వేషన్లు అమలు చేసే దిశగా మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనీ పేర్కొన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు చేసిన పోరాట విజయమిదనీ, కాంగ్రెసేతర రాజకీయ పార్టీలన్నీ ఓట్ల రాజకీయం చేశాయని చంద్రశేఖర్ గుర్తు చేశారు. కొన్ని పార్టీలు రాజకీయ ప్రయోజనాలకోసం వర్గీకరణ అంశాన్ని వాడుకున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఎస్సీ వర్గీకరణ అంశంలో మిగతా పార్టీల మాదిరిగా రెండు వాదనలు వినిపించ లేదన్నారు. ఈ అంశాన్ని రాజకీయ కోణంలో కాకుండా సామాజిక న్యాయ కోణంలో ఆలోచించాలన్నారు. తెలంగాణ డిమాండ్ ఎంత న్యాయమైనదో...ఎస్సీ వర్గీకరణ కూడా అంతే న్యాయమైన డిమాండ్ అని గతంలోనే తాను చెప్పినట్లు గుర్తు చేశారు. అందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే స్వయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు కృషి చేసిందన్నారు.

# పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు చేయించండి ఎంపీడీఓ



**-ఎంపీఓ లకు మెమోరాండం ఇచ్చిన లక్ష్మీదేవిపల్లి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు ఒకటో తారీకు( మన వార్త ప్రతినిధి )**


భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలక్ష్మీదేవిపల్లి మండలంలోని 31 గ్రామపంచాయతీల్లో పేరుకుపోయిన చెత్త చెదారం తొలగించి పారిశుద్ధ్య పనులు వెంటనే చర్యలు చేపట్టాలని లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మండల అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణలో నూతన కాంగ్రెస్ ఏర్పడి నేటికీ ఎనిమిది నెలలు గడిచినప్పటికీ గ్రామాల్లో నాటి నుండి నేటి వరకు పారిశుద్య పనులు మందగించాయని, గ్రామాభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండి వీదులు వాడలు మొత్తం మురికి కూపాలను తలపిస్తున్నాయన్నారు. కనీసం మురికిగుంటల వద్ద బ్లీచింగ్ చల్లే నాథుడు కూడా కరువయ్యారని, వర్షాకాలం సీజన్ కావడంతో ముఖ్యంగా గ్రామాలలో దోమలు ఈగలతో ప్రజలు విషజ్వరాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. మంచినీటి బావుల్లో బ్లీచింగ్ వేసే పరిస్థితి కూడా లేకపోవడంతో ప్రజలు కలుషితమైన నీటిని తాగవలసి వస్తుంది గ్రామాల్లోని వీధి దీపాలు వెలిగి పరిస్థితి లేదని, ఇదేంటి అని పంచాయతీ వర్కర్లు అడిగితే మాకు ఇప్పటి వరకు సరైన జీతం రాలేదని వాపోతున్నారు ఇకనైనా అధికారులు నిద్రమత్తు వీడి గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం తదితర సమస్యలను పరిష్కరించి పంచాయతీలకు రావాల్సిన నిధులను తక్షణమే విడుదల చేయాలని, బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు, ఉర్దూఘర్ మాజీ చైర్మన్ అన్వర్ పాష, లక్ష్మీదేవిపల్లి మండల కో ఆప్షన్ సభ్యులు జక్కుల సుందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, ఎంపీటీసీ కొల్లు పద్మ, టీ టైపు మునీర్, మండల ఆర్గనైజర్ లావుడియా పూర్ణ, మండల మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నక్క మధు, మాజీ సర్పంచ్ కోరేం చంద్రశేఖర్, తాడూరి రజాక్, మాజీ వార్డు సభ్యులు బానోత్ శ్రీకాంత్ నాయక్, పొదిలి వెంకటాచలం, ఎర్రబడి శ్రీను, చిర్రా వెంకన్న, మైనార్టీ నాయకులు రసూల్, కొల్లు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి



**శంకరపట్నం ఆగస్ట్ 01(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం,మానకొండూర్ మండలాల ఉన్నత పాఠశాలల ఆంగ్ల భాష ఉపాధ్యాయుల పాఠశాల సముదాయ సమావేశం గురువారం మొలంగూర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ మాట్లాడుతూ.. ఈ సమావేశంను సద్వినియోగ పరచుకోవాలని,పరస్పర అభిప్రాయాలను పాలుపంచుకొని పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించడానికి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర రిసోర్స్ పర్సన్,జిల్లా పరిశీలకులు వేముగంటి ప్రవీణ్ మాట్లాడుతూ.. జాతీయ సాధన సర్వే 2024 ను వచ్చే నవంబర్ లో దేశవ్యాప్తంగా నిర్వహించనున్నారని,ఇందులో విద్యార్థినీ విద్యార్థులు కనీస సామర్థ్యాలు ఎంత మేరకు సాధించారో,ఏ స్థాయిలో ఉన్నారో తెలుసుకోవడానికి ఉపయోగపడుతుందని తద్వారా పాఠ్య పుస్తకాల్లో అవసరమగు సిలబస్ ను దేశవ్యాప్తంగా ఏకరూప సిలబస్ ను తయారు చేసుకోవచ్చని తెలిపారు. అందుకోసం పిల్లలను తగిన ప్రణాళికతో సన్నద్ధం చేసుకోవాలని సూచించారు. ఆర్ పి లు లక్ష్మణ్ రావు,శివకుమార్ జాతీయ సాధన సర్వే గూర్చి సమగ్ర అవగాహన ఉపాధ్యాయులకు ఈ శిక్షణా కార్యక్రమంలో కలిగించారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాల ఆంగ్ల భాష ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శంకరపట్నం తహసిల్దార్ జోగినపల్లి అనుపమరావు బదిలీ



**శంకరపట్నం,ఆగస్ట్01(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండల తహసిల్దార్ జోగినిపల్లి అనుపమ రావు బదిలీ అయ్యారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సాధారణ బదిలీల్లో భాగంగా గురువారం హుజురాబాద్ డీఏఓ గా బదిలీపై వెళ్లారు. సంవత్సర కాలంగా ప్రజా సమస్యలు పరిష్కరించి పేదల పక్షాన నిలిచిందని పలువురు ప్రసంశిస్తున్నారు. శంకరపట్నం మండల నూతన ఎమ్మార్వో గా రామడుగు మండలం నుంచి బత్తుల భాస్కర్ రానున్నట్లు సమాచారం.

## ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలుచేస్తాం



**– శాసనసభలో కీలక ప్రకటన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, ఆగష్టు 2, (మనవార్త)**

ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లలో వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించారు. తీర్పు వెలువరించిన రాజ్యాంగ ధర్మాసనానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. విద్య, ఉద్యోగ, ఇతర రంగాల్లో ఉపకులాలకు ప్రయోజనం చేకూరేలా ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లను వర్గీకరించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందంటూ అత్యున్నత న్యాయస్థానం తీర్పు చెప్పిన నేపథ్యంలో గురువారం శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేశారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఏబీసీడీ వర్గీకరణ అమలుపై అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతోన్న ఉద్యోగ నియామకాల ప్రక్రియలో కూడా మాదిగ, మాదిగ ఉప కులాలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు చర్యలు చేపడుతామని, అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకోస్తామని సీఎం తెలిపారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన వెంటనే రిజర్వేషన్ల వర్గీకరణ అంశంపై 2023 డిసెంబర్ 23న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనర్సింహ,అడ్వొకేట్ జనరల్ ఢిల్లీకి వెల్లి, సుప్రీంకోర్టులో ఈ కేసు విజయవంతం అయ్యేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలియజేశారు.

## ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు ఒకటి (మన వార్త ప్రతినిధి)** ఎస్సీ ఎస్టీ వర్గీకరణను సమర్థిస్తూ, ఇది సామాజిక న్యాయం అంటూ, ఆ వర్గీకరణ బాధ్యతలను రాష్ట్రాలకు అప్పగిస్తూ గురువారం నాడు భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పు అత్యంత హర్షణీయం మని, రాజ్యాంగం ఫలాలు అట్టడుగు వర్గాలకు చెందాలనే రాజ్యాంగ స్ఫూర్తికి దర్పణం ఈ తీర్పు అని ప్రముఖ సాహితీవేత్త, కవి రచయిత గాయకులు అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత సిద్దెల రవి పేర్కొన్నారు.లిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించిన నాటినుండి రాజ్యాంగ ఫలాలు అందకుండా దూరంగా ఉన్న వర్గాలు, వర్గీకరణ కోరుతూ సుమారు మూడు దశాబ్దాలకు పైగా అనేక ఉద్యమాలు చేశారని, సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఈ ఉద్యమాన్ని సమర్థించాయని, అందుకే నేడు ఇలాంటి తీర్పు రావడం అత్యంత ఆనందదాయకం అని అన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి గజ్వేల్ సిఐ సైదా



**గజ్వేల్ ఆగస్టు1(మన వార్త ప్రతినిధి జీ మురళి)** పర్యావరణ పరిరక్షణకు చెట్లు దోహదపడతాయని సిఐ సైదా అన్నారు గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో సిబ్బంది తో కలిసి మొక్కలు నాటిన సిఐ సైదా, ఈ సందర్భంగా సిఐ సైదా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వన మహోత్సవంలో భాగంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగిందని అన్నారు.పర్యావరణ పరిరక్షణకు చెట్లు దోహద పడతాయి అని అన్నారు, నేడు నాటిన మొక్కలే రేపటి వృక్షాలుగా మారి సమాజానికి మేలు కలిగే విధంగా చేస్తాయని, చెట్లు అమ్మ వంటివి అని చెట్లను ప్రతి ఒక్కరు పరిరక్షించాలని, అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సైలు శంకర్, యాదగిరి రెడ్డి, ఏఎస్ఐ పాండరి, పీసీ స్వామి గౌడ్, అమర్, భవాని ,స్వాతి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు

## గోవుల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి




**వేములవాడ గోశాల సందర్శనలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**వేములవాడ, ఆగస్టు 1, ( మన వార్త ప్రతినిధి )**

వర్షా కాలం నేపథ్యంలో గోశాల లోనీ గోవుల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. వేములవాడ రాజ రాజేశ్వరస్వామి ఆలయానికి చెందిన గోశాల ను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోశాల లో క్షేత్ర ప్రదర్శన చేసి, గోవులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. గోశాల ను పరిశుభ్రంగా ఉంచాలని, నిత్యం వాటిని పర్యవేక్షిస్తూ సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంతమంది సిబ్బంది, వైద్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ గోశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం తనిఖీ



**వేములవాడ, ఆగస్టు 1, ( మన వార్తా ప్రతినిధి )**

పిల్లలకు పోషకాహారం అందించాలి ప్రభుత్వ నిర్దేశానుసారం పిల్లలకు పోషకాహారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. తిప్పాపూర్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం సమీపంలోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పై వివరాలు తెలుసు కున్నారు. పిల్లలకు ఇంగ్లీష్, మ్యాథ్స్ ఇతర సబ్జెక్టు లలో ప్రాథమిక అంశాల పై అవగాహన కల్పించాలని సూచించారు. ఇక్కడ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రేగుల రాజ్ కుమార్



**వేములవాడ,ఆగస్ట్01 ( మన వార్తా ప్రతినిధి )**

శ్రీ మహాలక్ష్మి ముదిరాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా న్యాయవాది రేగుల రాజ్ కుమార్ ను సంఘం సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని మహాలక్ష్మి వీధిలో ఉన్నటువంటి సంస్థ కార్యాలయంలో సభ్యులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం మహాలక్ష్మి ముదిరాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రేగుల రాజ్ కుమార్,ఉపాధ్యక్షులుగా రమేష్ బాబు,గౌరవ అధ్యక్షులుగా గొట్టం అంజయ్య లను ఎన్నుకున్నారు. క్యాషియర్ గా కొలకాని దినేష్,ముఖ్య సలహాదారులుగా మామిండ్ల దేవయ్య, కొలకాని రాజు, మామిండ్ల కనకయ్య,పిల్లి మధు ఎన్నికయ్యారు. కమిటి సభ్యులుగా గొట్టం శంకర్,ఏదుల అశోక్, మామిండ్ల గంగరాం,గూళ్ళ పోషయ్య,మామిండ్ల అంజయ్య, తునికి చంద్రయ్య,మల్లేవేణి శ్రీనివాస్,మల్లేవేణి వెంకటి లను సంస్థ సభ్యులందరూ ఏకగ్రీవ తీర్మానం చేసి ఎన్నుకున్నారు. తదనంతరం నూతన కమిటీ సభ్యులందరిని శాలువాతో సత్కరించి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మహాలక్ష్మి ముదిరాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకునందుకు సంస్థ సభ్యులందరికీ రాజ్ కుమార్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ అభివృద్ధికి తన సహాయసహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజ్ కులస్తుల అభ్యున్నతికి తన శాయశక్తులా కృషి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఏదుల తిరుపతి, రేగుల దేవేందర్,కూన శ్రీనివాస్ గొట్టం వెంకటేష్,సాయి,నవీన్ లతో పాటు ముదిరాజ్ యువకులు,సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ



**వేములవాడ ఆగస్టు 01 ( మన వార్త ప్రతినిధి)**

అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యేలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు వేములవాడ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మహిళా ఎమ్మెల్యేలను చూడకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సరికాదని, సీఎం స్థానంలో ఉండి అలాంటి మాటలు మాట్లాడడం సిగ్గుచేటని వారు విమర్శించారు. తక్షణమే మహిళా ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి–రాజు, కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్, గోలీ మహేష్, మారం కుమార్, సిరిగిరి చందు, ప్యాక్స్ చైర్మన్లు బండ నరసయ్య, రామ్మోహన్ రావు, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, సీనియర్ నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, ఈర్లపల్లి రాజు, మైలారం రాము, మంత సందీప్, లింగం రాకేష్, ప్రేమ్ చారి, రఫిక్, పర్వేజ్, సనుగుల మాజీ సర్పంచ్ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఇరిగేషన్ డి ఇ కార్యాలయం




**–ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని పని చేస్తున్న అధికారులు**

**పటాన్ చెరువు ఆగష్టు 01( మన వార్త ప్రతినిధి):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు మండలంలోని ఇరిగేషన్ సబ్ డివిజనల్ కార్యాలయం శిథిలావస్థలో ఉంది కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పైకప్పు నుండి నీరు కురుస్తుంది పై కప్పు కూలి ప్రాణాపాయం సంభవించే అవకాశం కూడా ఉంది. ఇతర పనుల కోసం ఇరిగేషన్ అధికారులను కలవడానికి కార్యాలయంలోకి వెళ్లిన కొందరు స్థానికులు లోపల పరిస్థితిని చూసి ఆందోళన చెందారు వీలైనంత త్వరగా పటాన్ చెరువు ఇరిగేషన్ శాఖ వారికి నూతన కార్యాలయంలోకి మార్చాలని లేకపోతే వర్షాల కారణంగా ప్రస్తుతం ఉన్నటువంటి పురాతన నిర్మాణం కుప్పకూలి ప్రాణహాని కలిగే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా సంబంధం అధికారులు శిథిలావస్థలో ఉన్న ఇరిగేషన్ సబ్ డివిజనల్ కార్యాలయాన్ని పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన ఎటువంటి ప్రమాదము జరగక ముందే కార్యాలయాన్ని మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

## పేదలకు న్యాయపరమైన సేవలు అందించాలి



**కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు అశోక్**

**వేములవాడ ఆగస్టు 01 ( మన వార్తా ప్రతినిధి )**

రాజన్న సిరిసిల్లా జిల్లా లీగల్ సెల్ చైర్మన్ ఇరుకుల్ల అశ్విన్ చంద్ర , వైస్ ప్రెసిడెంట్ కొండాపురం వెంకట్ రెడ్డి, మరియు కన్వీనర్ పుప్పాల భాను కృష్ణ లు రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు పొన్నం అశోక్ గౌడ్ ని హై కోర్ట్ లోని తన ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. సిరిసిల్ల లీగల్ సెల్ కమిటీలో అవకాశం కల్పించి, ఎన్నికకు సహకరించినందుకు పుష్పగుచ్ఛం అందించి కృత్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పేద ప్రజలకు న్యాయపరమైన విషయాల్లో తోడుగా ఉండాలని సూచించారు.

## శంకరపట్నం తహసిల్దార్ పై కలెక్టర్ ఫిర్యాదు



**శంకరపట్నం,ఆగస్ట్ 01(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండల తహసిల్దార్ జోగినిపల్లి అనుపమరావుపై యువజన సమితి రాష్ట్ర కార్యదర్శి మోరె గణేష్ గురువారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన పొద్దుటూరి వీరారెడ్డి ఐదు నెల క్రితం అనారోగ్యంతో మరణించాడు. కొన్ని ఏళ్లుగా వీరారెడ్డితో సంబంధం లేకుండా గోదావరిఖనిలో నివాసం ఉంటున్న ఇతని భార్య అని చెప్పుకునే కంకణాల జమున వేరే ఇంటి పేరుతో కంకణాల జమున భర్త కీర్తిశేషులు భూమిరెడ్డి పేరిట డెత్ సర్టిఫికెట్ పొంది గత తొమ్మిది సంవత్సరాలుగా వితంతు పింఛన్ పొందుతుంది. తమ కూతురు కంకణాల సుప్రజ, వాసురెడ్డి పేరు మీద పదవ తరగతి చదివించి ఫ్యామిలీ మెంబర్లుగా చూపించి,తర్వాత నలుగురి పేర్లు రిజెక్ట్ చేయించి పొద్దుటూరి వీరారెడ్డి తల్లి శంకరమ్మ బతికి ఉన్నా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ లో పేరు నమోదు చేయకుండా, పొద్దుటూరి వీరారెడ్డి తండ్రి రామయ్య ద్వారా వారసత్వంగా వచ్చిన భూమిని తల్లి శంకరమ్మ పేరు మీద కాకుండా తప్పుడు పత్రాలు సృష్టించి తమ కూతుర్లు సుప్రజ,శృతిలయ పేర్ల మీద విరాసత్ రిజిస్ట్రేషన్ చేయించడంలో సూత్రధారిగా వ్యవహరించిన శంకరపట్నం మండల తహసిల్దార్ జోగినిపల్లి అనుపమ రావుపై సమగ్ర విచారణ జరిపి చీటింగ్, క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే సస్పెండ్ చేసి విరాసత్ రిజిస్ట్రేషన్ రద్దు చేయాల్సిందిగా కోరుతున్నారు, సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించినట్లుగా మోరె గణేష్ తెలిపాడు.

## నూతన ఎమ్మార్వో గా బాధ్యతలు స్వీకరించిన బత్తుల భాస్కర్



**శంకరపట్నం,ఆగస్టు 01(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండల నూతన తహసిల్దార్ గా బత్తుల భాస్కర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రామడుగు మండలంలో విధులు నిర్వహించిన బత్తుల భాస్కర్ శంకరపట్నం మండలం ఎమ్మార్వో గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రత్యూష, కార్యాలయ సిబ్బంది ప్రీతి,భవాని, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ వర్గీకరణ బిల్లుకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్



**-మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం**

**ఉప్పల్, ఆగస్టు 01( మన వార్త)** భారత సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం ఆరుగురు న్యాయమూర్తులు మాదిగల పోరాటం న్యాయబద్ధమైనదని తీర్పు ఇవ్వడం జరిగింది. మూడు దశాబ్దాల కల నెరవేరడంలో మందకృష్ణ మాదిగ పోరాటం మొక్కోని దీక్ష దాగి ఉందని చిలుక నగర్ మాదిగ సంఘాలు షెడ్యూల్ కులాల సేవాసమితి ప్రధాన కార్యదర్శి రామచర్ల బలరాం, పల్లాటి డేవిడ్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ నేటి నుండి మాదిగల జీవితాలలో వెలుగులు విలుజిల్లు తాయని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వాలు ఏబిసిడి వర్గీకరణ చేయొచ్చని మాదిగ మాదిగ ఉపకులాలకు రావాల్సిన వాటా దక్కాలని కోరారు. ఈ తీర్పు సువర్ణ అక్షరాలతో లెక్కించదగ్గ రోజు అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం అమరులైన అందరికీ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మారపాక సాయిలు, పేట చంద్రయ్య, పల్నాటి కిష్టయ్య, పల్లె రాములు, జెక్కి నర్సింగ్, యాదగిరి, అశోక్, అల్లం లక్ష్మణ్, ఆరోగ్యం తదితరులు పాల్గొన్నారు.

## మర్రి రాజశేఖర్ రెడ్డి కలిసిన శ్రీ ఉజ్వల భూ లక్ష్మమ్మ ఆలయ కమిటీ సభ్యులు



**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 1 మన వార్త ప్రతినిధి అంతోని**: అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్ మహాత్మా గాంధీ నగర్ శ్రీ ఉజ్వల భూ లక్ష్మమ్మ ఆలయ నిర్వాహకులు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి బోనాల పండుగకు ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయం వద్ద చాలా రోజుల నుండి రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న రోడ్డు మరమ్మత్తు చేయాలని అలాగే పండుగ లైటింగ్ ఏర్పాటు చేయించాలని తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలని. లైటింగ్ మరియు రోడ్ లెవెలింగ్ పనులను వెంటనే చేయాలని. అధికారులను ఆదేశించారు.

# ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవ వేడుకలు




**కమలాపూర్ ఆగస్టు 1(మనవార్త ప్రతినిధి కళ్యాణ్ )** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని జై హనుమాన్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు బస్టాండ్ నుండి సావడి వద్ద వరకు ఆటోలతో ర్యాలీలు నిర్వహించారు, ఈ సందర్భంగా జై హనుమాన్ ఆటో యూనియన్ అధ్యక్షుడు కూనూరి రవి మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలు పెట్టి ఆటో కార్మికుల పొట్ట కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆటో యూనియన్ కార్మికులకు సంవత్సరానికి 26వేల రూపాయలు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జై హనుమాన్ ఆటో యూనియన్ కార్మికులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంఆర్ పిఎస్ 30ఏళ్ల కల నెరవేరింది




**-మంద కృష్ణ మాదిగకు మాదిగలు రుణపడి ఉంటారు ...**

**-ఎంఆర్ పిఎస్ జిల్లా నాయకులు రాజారపు బిక్షపతి మాదిగ ...**

**హసన్ పర్తి ఆగస్టు 1(మనవార్త ప్రతి నిధి కోడెపాక శ్రీకాంత్ ):**ఎంఆర్ పిఎస్ 30ఏళ్ల ఉద్యమ పోరాటానికి ఫలితం దక్కిందని ఎంఆర్ పిఎస్ జిల్లా నాయకులు రాజారపు బిక్షపతి మాదిగ అన్నారు. గురువారం హసన్ పర్తి మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ సమర్థిస్తూ సుప్రీంకోర్టు ధర్మాశాసనం తీర్పు వెలువడిన సందర్భంగా పెద్దఎత్తున ఎంఆర్ పిఎస్ ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం బాణసంచాలు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు.ఈ సందర్భంగా రాజారపు బిక్షపతి మాదిగ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల మాదిగలు మంద కృష్ణ మాదిగ కు రుణపడి ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు ఆరేపల్లి పవన్ మాదిగ, బోడ యుగంధర్,జన్ను రవీందర్, మేకల రమేష్, హరిశంకర్, రేణుకుంట్ల దుర్గాప్రసాద్, తాళ్ల రమేష్,మేకల రవీందర్, బొక్క సాంబరాజ్, నమిండ్ల సూర్యం, గొర్రె కిరణ్, జన్ను కిషన్, బోడ రమేష్, పుల్ల నరేష్, రెనుకుంట్ల తిరుపతి, మట్టెడ సురేందర్, గిన్నారపు రవీందర్, జన్ను సురేందర్, తాళ్ల మధు, మట్టెడ సుమన్,ఇంజపెల్లి సుమన్, మట్టెడ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి మండలించడంతో మనస్థాపం చెంది యువతీ మృతి

**హన్మకొండ ఆగస్టు 1 (మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్ ) :**అనగా 01/08/2024 వరోజు కెయుసి పోలీస్ స్టేషన్ కు సహదేవుడా బాబు r/o కంది గడ్డ తండా చిన్నరావుపేట అను వ్యక్తి వచ్చి గత కొంత కాలంగా తన కుటుంబం తో పాటుగా వచ్చి హన్మకొండ లోని భీమారం ప్రాంతానికి వచ్చి కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. మొన్న 29/07/2024 వరోజు తన కుమార్తె అయినా సహదేవుడా స్రవంతి వయసు 19సంవత్సరాల యువతీ ఇంట్లో ఉన్న 1000/-రూపాయలు ఖర్చు పెట్టింది ఆ విషయం అతని భార్య అయినా సరోజనకి తెలిసి స్రవంతిని మండలించడంతో ఆమె ఇంట్లో ఉన్న క్రిమి సంహారక మందు తాగింది అది గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను ఏకశిల ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా చికిత్స పొందుతూ మరణించింది. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కెయూసి పోలీస్ వారు కేసు నమోదు చేసినారు.

# అధికారులకు అదనపు బాధ్యతలు పదోన్నతి పొందిన వారు పక్కకు


**మంచిర్యాల్ ఆగస్టు 01 (మన వార్త ప్రతినిధి)** ఒకే కుటుంబం ఒకే గమ్యం ఒకే లక్ష్యం అనే ఆదర్శమైన నినాదం చాటిన సింగరేణి సంస్థలో ప్రస్తుతం ఈ నినాదం ప్రక్కన పెట్టినట్టు తెలుస్తుంది ఇటీవల సింగరేణి వ్యాప్తంగా పలువురు గని మేనేజర్లుగా గ్రూప్ ఏజెంట్లుగా ఏజెంట్లకు ఎస్ ఓ టు జిఎం గా పదోన్నతులు పొందడం జరిగింది వారికి సింగరేణి సంస్థ బాధ్యతలు అప్పజెప్పకుండా ప్రస్తుతం అధికారంలో ఉన్న వారికే అదనపు బాధ్యతలు అప్పజెప్పడం అనేక విమర్శలకు తావిస్తుంది దీనిపై అధికారుల సంఘం కూడా ఏమి మాట్లాడకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కాక పదోన్నతి పొందిన అధికారులు మదన పడుతున్నారు గత నెల 31 తారీకు తోటి సేఫ్టీ జిఎం గురవయ్య. మరియు ఎన్విరాన్మెంట్ జిఎం గణపతులు పదవి విరమణ పొందినప్పటికీ వీరు స్థానంలో కొత్త వారిని నియమించకుండా ప్రస్తుతం ఉన్న ఇద్దరు జీఎంలకు అదనపు బాధ్యతలు అప్పగించారు దీనితో సింగరేణిలో అధికారుల కొరత ఉందా లేక అర్హులైన అధికారులు లేరా అని సందేహాలు కలుగుతున్నాయి పదోన్నతి పొందిన వారు యధా స్థానంలో పనిచేయడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ అసహనానికి గురవుతున్నారు దీనిపై యజమాన్యం పునరాలోచన చేయాలని పలువురు అధికారులు కోరుచున్నారు సింగరేణి యాజమాన్యం ఈ మధ్యకాలంలో తీసుకుంటున్నటువంటి నిర్ణయాలపై అధికారులు ఆందోళనకు గురవుతున్నారు అధికారుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పడినటువంటి అధికారుల సంఘం పదోన్నతిలో ఉన్న అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించడం పదోన్నతి పొందిన వారికి బాధ్యతలు అప్పగించకపోవడం పై అధికారుల సంఘం ఏమి చేస్తుందో అని సింగరేణి వ్యాప్తంగా చర్చ జరుగుతుంది.

# ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి అదన బూతుపత్తికి కృషి చేయాలి



**మంచిర్యాల ఆగస్టు 01 (మన వార్త ప్రతినిధి)** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ గారి అధ్యక్షతన గోండుగూడెం (కాసిపేట మండలం) కే.కే ఓ.సి ప్రభావిత గ్రామ ప్రజలకు సి.ఎస్.ఆర్ పథకం కింద సుమారు 500 ల పూలు,పండ్ల మొక్కల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తర్వాత గ్రామంలో క్రీడలను ప్రోత్సహిస్తూ వాలీబాల్ కిట్ ను గ్రామం లోని యువత కు అందజేశారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ గారు మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ కూడా మన బాధ్యతగా తీసుకున్నప్పుడే అవి వృక్షాలు అయి మన పర్యావరణ సమతుల్యానికి దోహదపడతాయని రాబోవు భవిష్యత్తు తరాల వారికి మంచి పర్యావరణాన్ని అందించిన వారమవుతామని వారు అన్నారు. అనంతరం జి.ఎం ఏ మనోహర్ గారు మరియు, ఏరియా హెచ్.ఓ.డీ లు, గ్రామం లో వివిధ ప్రదేశాలలో మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి. ఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ మందమర్రి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, సి ఎం ఓ ఏ ఐ ప్రెసిడెంట్ రమేష్, కేకే ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎల్.రమేష్, సివిల్ శ్రీనివాసులు,పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఫారెస్ట్ అధికారి రమణారెడ్డి, ఎన్విరాన్మెంటల్ అధికారి ప్రభాకర్, ఎండి ఆసిఫ్ పంచాయతీ సెక్రెటరీ శ్వేత, గోండుగూడెం గ్రామ పెద్దలు అచ్యుతరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కమలాపూర్లో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం



**కమలాపూర్ ఆగస్టు 1(మనవార్త ప్రతినిధి కళ్యాణ్ )** హనుమకొండ జిల్లా హుజరాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండల కేంద్రంలోని బుధవారం రాత్రి జరిగిన శ్రీ ధర్మ శాస్త అయ్యప్ప దేవాలయ కమలాపూర్ లో బుధవారం రాత్రి ఆశాడ మాసం ముగింపు సందర్భంగా అమ్మవార్ల పూజా కార్యక్రమం నిర్వహించి అష్టాదశ పడిని వెలిగించారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఆలయ ప్రధాన అర్చకులు ఇంధూర్తి జానకి రామారావు శర్మ మాట్లాడుతూ అష్టాదశ సోపానాలైన అమ్మవార్ల పూజ నిర్వహించుకోవడం శుభాలకు నెలవన్నారు. అనంతరం స్వామివారి ప్రసాదాలు వితరణ చేశారు అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయ అధ్యక్షుడు నేరెళ్ళ అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తవుటం కరుణాకర్, ఉపాధ్యక్షులు నగునూరు సాగర్,కోశాధికారి మౌటం కుమారస్వామి, కార్యదర్శి జక్కుకృష్ణమూర్తి గౌడ్,డైరెక్టర్స్ అపరాధి సుధాకర్, గువ్వాడి సదానందం, స్వాములు శంకర్,వినయ్ రామ్మోహన్, రాజు, రమేష్,గురుస్వాములు యుగేందర్,శివశంకర్, సాంబయ్య,ఐలయ్య గౌడ్, సురేందర్ , సదాచారి,శ్రీకాంత్ గౌడ్,వెంకటస్వామి, రమేష్ అయ్యప్ప భక్తులు ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలకు రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపన చెప్పాలి



**-మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

**హన్మకొండ ఆగస్టు 1(మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్ ):** అసెంబ్లీ వేదికగా అధికార పార్టీ మహిళా ప్రజాప్రతినిధులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు, వ్యవహరించిన తీరుకు నిరసనగా గురవారం రోజున నక్కలగుట్టలోని కాళోజీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం, రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు, సీనియర్ శాసనసభా సభ్యురాలు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారిపట్ల, ఇతర మహిళలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం.ముఖ్యమంత్రి, మంత్రులు మహిళలకు బహిరంగంగా క్షమాపణ తెలపాలి శాసన సభా వేదికగా ప్రతిపక్షనేతలపై అధికార పక్షం హద్దుమీరి వ్యవహరిస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుందగా వ్యవహరించకుండా... స్థాయిని మరిచి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చాతకాక కాంగ్రెస్ ఇలా ప్రజల తరపున ప్రశ్నించే బీఆర్ఎస్ నాయకులపై వ్యక్తిగత దాడులకు, కక్షపూరిత చర్యలకు, మాటలకు దిగుతోంది ప్రజల తరపున 6 గ్యారంటీలు, 13 హామీ, 420 మేనిఫెస్టో హామీల అమలుకు ప్రజల తరపున కొట్లాడుతాం.. నిలదీస్తాం సబితా ఇంద్రారెడ్డి గారిపై



చేసిన బస్తాండ్ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీకే వర్తిస్తాయి మహిళా ప్రజాప్రతినిధులను అవమానపరిచేలా ఉన్న వ్యాఖ్యలను వెంటనే ఉపసహరించుకోవాలి, బహిరంగంగా క్షమాపణ తెలపాలి.అహంకారంతో ఉన్న కాంగ్రెస్కు రానున్న రోజుల్లో ఆడబిడ్డలే బుద్ధి చెబుతారు.కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, కార్పొరేటర్లు నల్లా స్వరూపారాణి, ఇమ్మడి రాజు లోహిత, సోదా కిరణ్, బోయినపల్లి రంజిత్ రావు, చెన్నం మధు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్లు ఉడతల సారంగపాణి, జోరిక రమేష్, సీనియర్ నాయకులు చాగంటి రమేష్, సదాంత్, బండి రజినీకాంత్, కేశబోయిన శ్రవణ్, రమేష్, అఫ్జల్, కమరున్నీసా, పరుశురాములు, ఖలీల్, మనోహర్, మౌనిక, ప్రసన్న, పావని, శ్రీనివాస్,బుద్దె వెంకన్న, రామ్మూర్తి, రమేష్, లలిత, విద్యార్థి నాయకులు శరత్, శ్రీకాంత్ చారి, రాకేష్ యాదవ్, , స్నేహిత్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# అమీన్పూరు తహశీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు



**-లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన ధరణి ఆపరేటర్,జూనియర్ అసిస్టెంట్...**

**అమీన్ పూర్, ఆగస్టు 01 ( మన వార్త ప్రతినిధి):** సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ ఎమ్మార్వో కార్యాలయంలో ధరణి ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న చాకలి అరుణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న మన్నె సంతోష్ అనే వ్యక్తులు ఫిర్యాదు దారుడి నుండి 30 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.ఫిర్యాదుదారుడు వెంకటేశం యాదవ్ చెప్పిన వివరాల ప్రకారం చనిపోయిన తన మామయ్య ఈశ్వరయ్య పేరు మీద ఉన్న 1.28 ఎకరాల భూమిని ధరణి పోర్టల్ లో తన అత్తమ్మ మల్లెల జయమ్మ పేరుపైకి మార్చడానికి ధరణి ఆపరేటర్,జూనియర్ అసిస్టెంట్ లు 30వేల రూపాయలను డిమాండ్ చేస్తున్నట్టుగా ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులకు ఫిర్యాదు దారుడి నుండి ఇద్దరూ లంచం తీసుకుంటూ ఉండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు.అరుణ్ కు చెందిన టి ఎస్15 ఎఫ్ బి 5102 గల బెలెనో కారు లో నుంచి ఏసీబీ అధికారులు లంచం మొత్తం రికవరీ చేసి రసాయన పరీక్షలు చేయగా పాజిటివ్ అని తేలింది. ధరణి ఆపరేటర్ అరుణ్,జూనియర్ అసిస్టెంట్ మన్నె సంతోష్ ను అరెస్ట్ చేసి ఏసీబీ కోర్టులో హాజరుపరుచనున్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు.

